ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్


గరుడాద్రి వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ, జనవరి 14 : రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గరుడాద్రి వేంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, సిరాజ్ ఖాన్, ముక్కమల్ల వెంకటయ్య, వ్యడ్డ దేవేందర్‌నాయక్, ఎండీ.యూనుస్, వెంకటేశ్‌నాయక్, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

రవి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, జనవరి 14 : మండలంలోని మోత్యతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇస్లావత్ శక్రు బావోజీ కుమారుడు ఇస్లావత్ రవి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం గ్రామానికి వెళ్లి రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేతావత్ శంకర్‌నాయక్, రమావత్ మోహనకృష్ణ, సర్పంచ్ అర్జున్‌సింగ్, రమావత్ తులసీరాం, వడ్డ్య బాలూ ఉన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

అడవిదేవులపల్లి, జనవరి 14: మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో వెలసిన అభయాంజనేయస్వామి ఆలయ మూడో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు స్కైలాబ్‌నాయక్, పొదిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి

ఇందుగుల గ్రామంలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న పాశం రాంరెడ్డి

మాడ్గులపల్లి, జనవరి 14: యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. మండలంలోని ఇందుగుల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం ద్వారా యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లెంల సైదులు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, నాయకులు రొట్టెల రమేశ్, జూకూరి రమేశ్, ముత్తినేని శ్యాంసుందర్, నలపరాజు శ్రీనివాస్, మోషు, రహీం, కుక్కల రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, సిద్ధార్థరెడ్డి, ఇంద్రారెడ్డి, మమత, సతీశ్, శేఖర్, భీమరాజు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విజేతలకు బహుమతులు అందిస్తున్న జడ్పీటీసీ రణీల, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శాలిగౌరారం, జనవరి 14: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని శాలిగౌరారం జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి అన్నారు. సంక్రాంతి సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగళి రామకృష్ణ సహకారంతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, అధ్యక్షుడు మారం వేణుగోపాల్‌రెడ్డి, బచ్చు ఆంజనేయులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మీభార్గవ్

మిర్యాలగూడ, జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శాంతినగర్‌లో యూత్ ఆటో బజార్ ఆధ్వర్యంలో 27వ వార్డు కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్ సహకారంతో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మీభార్గవ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, పావని, కల్పన, విమల, కోమలి, విజయకుమారి, యూత్ సభ్యులు దుర్గా ప్రసాద్, శివ, శ్రీను, శశి, హరి, ప్రశాంత్, సైదులు, నరేశ్, చారి, పవన్, భరత్, రాము పాల్గొన్నారు.

16న ఉచిత వైద్య శిబిరం

కొండమల్లేపల్లి, జనవరి 14 : షిలోహా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈ నెల 16న మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల షిలోహా ప్రార్థనా మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ కన్వీనర్ ఏకుల సామ్యూల్, పాస్టర్ దేవకుమార్, చింతకుంట్ల ఉప సర్పంచ్ ఏకుల సురేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, ఎక్స్‌రే, దంత, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లక్ష్మీ తిరుపతమ్మకు బోనాలు

దామరచర్ల, జనవరి 14: మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో కొలువైన లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యకు ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ వీధుల్లో మంగళ వాయిద్యాలతో స్వామి, అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. భోగి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రభలు కట్టి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బంటు కిరణ్, ఏఎమ్‌సీ వైస్ చైర్మన్ కె. వీరకోటిరెడ్డి, ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కందుల నాగిరెడ్డి, వీరబాబు, బైరం నర్సయ్య, గాలం వెంకన్న, నాగేశ్వర్‌రావు, ఈగా సైదారావు, కె. శ్రీనివాస్, కానసాని సోమయ్య, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో భోగి

- ఆలయాల్లో భక్తుల పూజలు
- హరిదాసుల నామసంకీర్తన
- ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

నకిరేకల్ : గంగిరెద్దుకు మొక్కు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామగిరి, జనవరి 14: సంక్రాంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు భోగ భాగ్యాల నిచ్చే భోగి పండుగను ప్రజలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించుకున్నారు. మహిళలు ఉదయాన్నే తలంటూ స్నానాలు ఆచరించి తమ ఇండ్ల వాకిళ్లలో రక రకాల ముగ్గులు వేశారు. చిన్నారులు, యువకులు తమ ఇండ్లలోని పాత వస్తువులను తీసుకెళ్లి ఆయా కూడళ్లలో ఏర్పాటు చేసిన బోగి మంటల్లో వేశారు. ఆ మంటలకు చలి కాచుకుంటూ డ్యాన్స్‌లు చేస్తూ అలరించారు. హరిదాసు ఇంటింటికీ తిరుగుతూ కీర్తనలు, చిన్నారుల పతంగుల ఎగురవేత, ఆడపడుచుల పిండి వంటలతో సంక్రాంతి పండుగలో మొదటి రోజు బోగి పండుగ అత్యంత ఘనంగా ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల నివాసంలో..

నల్లగొండలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తన నివాసం వద్ద ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కాలనీవాసులు భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆనందోత్సహాంతో గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ సంక్రాంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, చీర పంకజ్‌యాదవ్, యామదయాకర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు యామ కవితాదయాకర్, అభిమన్యు శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నల్లగొండలో భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

భోగి అందరి జీవితాల్లో వెలుగులు తేవాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 14: భోగభాగ్యాలు అందించే భోగి పండుగ అందరి జీవితాల్లో వెలుగు తేవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాక్షించారు. పట్టణంలోని తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన భోగి మంట వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం గంగిరెద్దుల ఆట విన్యాసాలను తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలన్నారు. ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

చండూరులో భోగి వేడుకలు

నల్లగొండ వీటీకాలనీలో ..

మిర్యాలగూడ టౌన్ : అశోక్‌నగర్‌లో ..

పెద్దవూర మండలం బట్టుగూడెంలో ..

కాలుష్య పరిశ్రమలకు అనుమతి ఇవ్వద్దు

కాలుష్యంపై ప్రచారం చేస్తున్న సంస్థ సభ్యులు

చిట్యాల, జనవరి 14 : పిట్టంపల్లి, వెలిమినేడు పరిసర గ్రామాల్లో కాలుష్య పరిశ్రమలకు అనుమతి ఇవ్వవద్దని కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు లింగారెడ్డి కోరారు. పిట్టంపల్లికి చెందిన లింగారెడ్డి అధ్యక్షతన ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఊడుగు లింగస్వామి, సలహాదారుడిగా ఐతరాజు శ్రవణ్, కోశాధికారిగా నర్మెట ఆంజనేయులు కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణ సమితిని స్థాపించి ఆయా గ్రామాల్లో కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం పిట్టంపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ఎంపీఎల్ సంస్థ విస్తరణకు అనుమతి ఇవ్వవద్దని కలెక్టర్, ఆర్‌డీఓ, రాష్ట్ర, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు వివరించారు.

చైన్ స్నాచింగ్ నిందితులకు రిమాండ్

- నిందితులిద్దరూ భార్యాభర్తలు
- మూడ్రోల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నవీన్‌కుమార్,ఎస్ఐ రంగారెడ్డి

మర్రిగూడ, జనవరి 14 : మండలంలోని యరగండ్లపల్లి శివారులో ఈనెల 11న లిఫ్ట్ ఇస్తామని మహిళను నమ్మించి బంగారు గొలుసులతో ఉడాయించిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు. చోరీకి పాల్పడిన యవతీయువకులిద్దరూ భార్య భర్తలేనని తేలింది. బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాలకు అలవాటు పడి దొంగతనం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. కేసు వివరాలను సీఐ నవీన్‌కుమార్,ఎస్ఐ రంగారెడ్డి కేసు వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం వెల్లడించారు. చింతపల్లి మండలం పోలెపల్లి రాంనగర్ పరిధిలో గల పాలెం తండాకు చెందిన సబావత్ వెంకటేశ్, ఆయన భార్య కుమారి ప్రస్తుతం హైదరాబాద్‌లోని సంతోష్ నగర్‌లో ఉంటున్నారు. వీరికి ఎనిమిది నెలల క్రితమే వివాహమైంది. మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన చాట సునీత ఈకేవైసీ కోసం మండలకేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వచ్చేందుకు బస్సు కోసం ఎదురుచూస్తున్నది. మర్రిగూడ వైపు వెళ్లాలని అడిగి మేము కూడా అటువైపే వెళ్తున్నామని ఆమెకు లిఫ్ట్ ఇచ్చారు.యరగండ్లపల్లి సమీపంలోకి రాగానే ఆమె మెడలోని 3.5 తులాల పుస్తెలతాడు,1.5 నల్లపూసల గొలుసును అపహరించి తిరిగి హైదరాబాద్‌కు ఉడాయించారు.ఆదివారం సరంపేట ఎక్స్ రోడ్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి నిందితులిద్దరూ పారిపోయేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకోని విచారించగా నేరం అంగీకరించినట్లు సీఐ నవీన్‌కుమార్ వెల్లడించారు. వారి నుంచి బంగారు అభరణాలు, స్కూటీని స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించారు. సీసీ కెమెరా సాయంతో మూడ్రోజుల్లోనే కేసును చేధించడంతో మర్రిగూడ పోలీసులను ఎస్పీ చందనా దీప్తి, దేవరకొండ డీఎస్పీ అభినందించినట్లు వెల్లడించారు.

సర్పంచుల పదవీకాలం పొడిగించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 14: రాష్ట్రంలోని సర్పంచుల పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి ఒకటో తేదీతో సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని, ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేనందున వారి పదవీ కాలం పొడిగించాలన్నారు. సర్పంచులు అప్పులు తెచ్చి మరీ గ్రామాలను అభివృద్ధి చేశారని, బిల్లులు విడుదల కాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంతోపాటు సర్పంచుల పదవీకాలాన్ని పొడిగించాలని కోరారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, రాంబాబుయాదవ్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్‌గా యాదయ్య


బాధ్యతలు స్వీకరిస్తున్న యాదయ్య

చిట్యాల, జనవరి 14 : మండలంలోని వెల్మినేడు పాల సంఘం చైర్మన్‌గా మారగోని యాదయ్య బాధ్యతలు చేపట్టారు. యాదయ్య జూలైలో సంఘం చైర్మన్‌గా ఎన్నికైనప్పటికి అప్పట్లో ఆయనను అధికారికంగా చైర్మన్‌గా ప్రకటించలేదు. చివరకు శనివారం యాదయ్య ఎన్నిక సరైనదేనని అధికారులు ప్రకటించడంతో ఆరు నెలలుగా కొనసాగుతున్న స్తబ్దత వీడిపోయింది. దాంతో యాదయ్య ఆదివారం బాధ్యతలు చెపట్టారు. ఈ సందర్భంగా యాదయ్యను పలువురు అభినందించారు. అనంతరం యాదయ్యతోపాటు పాలసంఘం డైరెక్టర్లు కర్దూరి మల్లారెడ్డి, ఏర్పుల నర్సింహ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మేడగోని అంజయ్య, ఉంగరాల పటేల్, ఏనుగు మల్లారెడ్డిలు ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు దేశబోయిన మల్లమ్మ, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెట్టి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, గోలి గణేశ్, అంతటి పారిజాతానర్సింహ, సుర్కంటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న చెరుపల్లి

చిట్యాల, జనవరి 14: క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఐద్వా, డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల విజేతల బహుమతుల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచు జిట్ట నగేశ్, శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ, బొడ్డు బాబురావు, కొంపెల్లి శ్రీవేణి, రమేశ్ పాల్గొన్నారు.

కమనీయం.. గోదారంగనాయక కల్యాణోత్సవం

- మార్మోగిన గోవిందనామస్మరణ
- వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్త జనం
- కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి


తిరుమలగిరి(సాగర్)లో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నల్లగొండ రామాలయంలో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

రామగిరి, జనవరి 14: నల్లగొండలో రెండో భద్రాద్రిగా పేరు గాంచిన సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి గోదా రంగ నాయకస్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాల అనంతరం భోగి పర్వదినం పురస్కరించుకుని మంగళవాయిద్యాలతో శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు పర్యవేక్షణలో యాజ్ఞికులు వేద పండితులు, అర్చకుల, మంత్రోచ్ఛారణల.. బ్యాండ్‌మేళాల మధ్య కల్యాణ ఘట్టం వైభవంగా సాగింది. కల్యాణ మండపంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సబితారెడ్డి దంపతులు కూర్చున్నారు. హైకోర్టు న్యాయమూర్తి ఎంవీ. శ్రావణ్‌కుమార్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు, మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేశ్, ఈఓ జయరామయ్య, ఆలయ మాజీ చైర్మన్లు బుర్రి చైతన్యశ్రీనివాస్‌రెడ్డి, చకిలం వేణుగోపాల్‌రావు, వార్డు కౌన్సిలర్ యామకవితాదయాకర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు

పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగిన గోదా రంగనాయకస్వామి కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సబితా రెడ్డి దంపతులు, కుమార్తె, అల్లుడు శ్రీనిధి రెడ్డి,ప్రణవ్‌రెడ్డి తీసుకొచ్చారు. వారి వెంట తిప్పర్తి జడ్పీటీసీ పాశంరాంరెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఉన్నారు.

పలు ఆలయాల్లో...

పానగల్‌లోని వేంకటేశ్వర స్వామి, బీటీఎస్‌లోని శ్రీనివాస్‌కాలనీలోగల వేంకటేశ్వర స్వామి ఆలయంలో, పానగల్ కల్యాణోత్సవం నిర్వహించారు.

- నకిరేకల్ : చందుపట్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదా రంగనాథస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు, మేడవరపు నర్సింహరావు, మేడవరపు యుగేందర్‌రావు, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, నర్సింహరావు, నర్సింగ్ వెంకటేశం, మంగినపల్లి వెంకటయ్య, మలిగిరెడ్డి రంగారెడ్డి, జలంధర్‌రావు , బ్రహ్మదేవర భద్రయ్య, టంగుటూరి సైదులు పాల్గొన్నారు.
- శాలిగౌరారం: మండలకేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదారంగనాయకుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో గోదాదేవి విగ్రహ ప్రతిష్ఠ దాతచామల వాణీవెంకటరమణారెడ్డి, జమ్ము రమేశ్, గుజిలాల్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.
- హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని కోదండరామాలయం, ఇబ్రహీంపేటలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదా రంగనాథస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవర్ధనా రాఘవాచార్యులు, వెంకటాచార్యులు, రమణశాస్త్రి, కీసర యుగేంధర్ రెడ్డి, తెలప్రోలు శేఖర్, మారం రవీందర్ గుప్తా, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, చంద్రయ్య, మహేశ్, కరుణాకర్‌రెడ్డి, గార్లపాటి శోభ, రాజ్యలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.
- కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని మల్లెలగట్టు(అర్తగిరి క్షేత్రం)లో ఉన్న పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వర అలయంలో ఆదివారం గోదా రంగనాథుల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కేసాని లింగారెడ్డి, నాయకులు కుంభం మనోహర్‌రెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి, మారం అనంద్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.
- తిరుమలగిరి(సాగర్) : స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదా రంగనాయకస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు చక్రవర్తుల లక్ష్మణాచారి, మురళీధరాచార్యులు, సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
- మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని హనుమాన్‌పేట సీతారామాంజనేయస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథుడి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమాదేవీశ్యామ్, ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి సాంబశివరావు, వెంపటి లక్ష్మీనారాయణ, హరగోపాల్, సుబ్బారావు, విజయభాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.
- మిర్యాలగూడ : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు సూదిని వెంకట్‌రెడ్డి, కన్నెగుండ్ల రంగయ్య, కోనేటి శ్రీనివాస్, సత్యం పాల్గొన్నారు.

రైలు పట్టాలపై వృద్ధుడి మృతదేహం

మిర్యాలగూడ, జనవరి 14: మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై వృద్ధుడి మృతదేహాన్ని ఆదివారం రైల్వే సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. నల్లగొండ రైల్వే ఎస్ఐ సాలకమ్మ సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. మృతుడు పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన నామిరెడ్డి యాదగిరిరెడ్డి(70)గా గుర్తించారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములపల్లి, జనవరి 14: మండలంలోని శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో 2001-2002 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చాల మల్సూర్‌గౌడ్, వినుకుల బాబూరావు, గుంటోజు శ్రీనివాసచారి, గాదె శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

కట్టంగూర్/మర్రిగూడ, జనవరి 14 : అయోధ్య రామమందిర అక్షింతల పంపిణీని ఆదివారం కట్టంగూర్ మండలంలోని మునుకుంట్లలో, మర్రిగూడ మండలంలోని తానేదార్‌పల్లి రామాలయంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానార్చకుడు మారెపల్లి వెంకటాచార్యులు, అయోధ్య కరసేవకులు నూకల సుధాకర్‌రెడ్డి, నూకల శంకర్‌రెడ్డి, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మండల వెంకన్న, పున్నం రాజు సత్యనారాయణ, పసుల సైదులు, ముడుసు భిక్షపతి,